క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సేవాసమితి అధ్యక్షురాలు ఎన్.అలివేణి

రామగిరి: మహిళలు కుట్టుశిక్షణతో స్వయం ఉపాధిని పొందడంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని ఆర్జీ–3 సేవా సమితి అధ్యక్షురాలు ఎన్.అలివేణి అన్నారు. శుక్రవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో రేండ్ల వెంకటయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రేండ్ల శారద కుమార్‌స్వామి దంపతులు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ వార్డు సభ్యులు బూస బాపన్న, గ్రామస్తులు రేండ్ల మధుసూదన్, సైండ్ల తిరుపతి, బూస కనకయ్య, బొంకూరి పోశం, చెల్పూరి ఓదెలు, కన్నూరి ఓదెలు, ఆసం ప్రభాకర్, బూడిద రాము పాల్గొన్నారు. కల్వచర్ల గ్రామంలోని సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం ఆర్జీ–3 సేవాసమితి అధ్యక్షురాలు ఎన్.అలివేణి ప్రత్యేక పూజలు చేశారు.

నిత్యావసరాలు అందజేత



నిత్యావసరాలు అందిస్తున్న సమితి సభ్యులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ న్యూపీకే రామయ్యకాలనీలో ఆటో డ్రైవర్ గోనెల రాజుకు శ్రీ సీతారామ సేవా సమితి శుక్రవారం 50 కేజీల బియ్యంతో పాటు రెండు నెలలకు సరిపడా నిత్యావసరాలు అందించింది. గోనెల రాజు వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. అతడి తల్లి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు మడిపల్లి మల్లేశ్, చంద్రమౌళి, సుజాత, శ్రీదేవి భాగ్యలక్ష్మి సహకారంతో పాటు శ్రీసీతారామ సేవా సమితి సభ్యుల సహకారంతో సాయం అందించినట్లు గోలివాడ చంద్రకళ తెలిపారు. రమాదేవి, సరిత, లక్ష్మి, లత, చంద్రకళ పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

జూలపల్లి: మండల కేంద్రానికి చెందిన బైరి అంజయ్య, పాలగాని కొమురయ్య, కాచాపూర్‌కు చెందిన పుట్ట ప్రశాంత్ ఇటీవల మృతి చెందారు. కాగా శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.5వేల చొప్పున మూడు కుటుంబాలకు రూ.15వేలు అందజేశారు. నాయకులు కంది చుక్కారెడ్డి, తమ్మడవేని మల్లేశ్‌యాదవ్, నారగోని శంకరయ్య, గండు భగవంతరావు, గొలె తిరుపతి, తోటపల్లి సతీశ్, లాల్‌మహ్మద్, బాణాల కొమురయ్య, అమరగాని శ్రీనివాస్, కటకం నర్సయ్య ఉన్నారు.

ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకున్న గ్రామస్తులు



మాట్లాడుతున్న ప్రభావిత గ్రామస్తులు

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి గేట్ నుంచి ఎన్టీపీసీ రిజర్వాయర్‌కు వెళ్లే దారిని శుక్రవారం ఎన్టీపీసీ అధికారులు మూసివేయడానికి ప్రహరీ నిర్మిస్తుండగా ఎన్టీపీసీ ప్రభావిత గ్రామాల నాయకులు గోడ నిర్మాణాన్ని అడ్డుకున్నారు. ప్రభావిత గ్రామాల పశువులు పశుగ్రాసం కోసం తాగునీటి కోసం ఎన్టీపీసీ రిజర్వాయర్‌కు వస్తాయని ప్రహరీ నిర్మాణంతో వాటికి పశుగ్రాసం, తాగునీరు దొరక్క పాడి రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన అధికారులు సమస్య పరిష్కారమైన తర్వాత ప్రహరీ నిర్మిస్తామని తెలిపారు. బుర్ల శ్రీనివాస్, చిట్టబోయిన రాజ్‌కుమార్, పాల అడుగుల కనకయ్య, కన్నూరి శంకర్, మానాల ప్రభాకర్, ఎరుకల అంజిబాబు, స్వామి, ఓదెలు, చందు పాల్గొన్నారు.

'ఎన్డీయే కూటమి అభ్యర్థులను ఓడించాలి'

రామగుండం: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శుక్రవారం అంతర్గాం మండల కేంద్రంలో ఇంటింటా విస్తృత ప్రచారం చేపట్టారు. పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి, భూషణవేని కృష్ణ, ఆడెపు శంకర్, పెండ్యాల రమేశ్, తీగుట్ల రాములు, కట్ట తేజేశ్వర్, దేవయ్య, ఓదెలు ఉన్నారు.



గర్రెపల్లి చెరువులో చేపలవేట

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి చెరువులో శుక్రవారం మత్స్యకారులు చేపలు పట్టారు. మండలంలో గర్రెపల్లి చెరువు పెద్దది కాగా ఈసారి భారీ వర్షాలతో మత్తడి దూకి చేపలు కొట్టుకుపోగా ఆశించిన మేరకు ఆదాయం రాలేదని మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు కుందేళ్ల శ్రీనివాస్, కమిటీ సభ్యులు జెట్టి సంపత్, కనకయ్య, తిరుపతి, లచ్చయ్య తెలిపారు. చెరువులో చేపలు పట్టడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చేపలు కొనుగోలు చేశారు.



ఓటింగ్‌శాతం పెంచేందుకు విస్తృత ప్రచారం

రామగుండం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు శుక్రవారం రామగుండం రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఓటర్లను ఉద్దేశించి విస్తృత ప్రచారం చేపట్టారు. సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా పాటల రూపంలో గేయాలను ఆలపిస్తూ ఓటు ప్రాధాన్యతను వివరించారు. కళాబృందం సభ్యులు దయా నర్సింగ్, గుండ్ల స్నేహలత, సానగొండ రవీందర్, జన్నె శ్వేత, నారగోని సరిత, మంథని స్పందన, మంథని వెంకటస్వామి, స్పందన, స్వప్న, శ్రీనివాస్ ఉన్నారు.

ఘనంగా పరశురాముని జయంతి



గోపూజ చేస్తున్న గౌడ సంఘం నాయకులు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామంలోని తాటివనంలో ఉన్న శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో పరశురాముని జయంతిని గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోవు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ బాలసాని పరశురాములుగౌడ్, గౌడసంఘం మాజీ అధ్యక్షుడు భూసారపు కొమురయ్యగౌడ్, భూసారపు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బత్తిని శ్రీనివాస్‌గౌడ్, రంగు శ్యాంగౌడ్, తిలక్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే పేద ప్రజలకు న్యాయం

ఎలిగేడు: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సాపూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉపాధిహామీ కూలీలను కలిసి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, పుల్లారావు, పర్శరాములుగౌడ్, వెంకటేశ్వర్‌రావు, భూర్ల వెంకటసత్యం, వెంకటేశ్‌గౌడ్, పెద్ది కుమార్ పాల్గొన్నారు.

ధర్మారం: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ కోరారు. మండలంలోని పత్తిపాక, నాయకంపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఉపాధిహామీ కూలీలను కలిసి చేతిగుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, నాయకులు పాలకుర్తి రాజేశంగౌడ్, ఎదుల్ల అంజయ్య, బద్దం నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

గోదావరిఖని: బీజేపీ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లపాలనలో కేంద్రంలో, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిగా కుంటుపడిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు బొంతల రాజేశ్, తిప్పారపు శ్రీనివాస, బొమ్మక రాజేశ్, పులీందర్, పాతిపెల్లి ఎల్లయ్య, దాతు శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూలపల్లి: అన్నివర్గాల సంక్షేమానికి కాంగ్రెస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణారావు



ధర్మారం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

కోరారు. మండలంలోని వడ్క్యాపూర్ కూరగాయల మార్కెట్, ఐకేపీ సెంటర్ సందర్శన అనంతరం వెంకట్రావుపల్లె, కుమ్మరికుంట, కాచాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, సింగిల్‌విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు, బొజ్జ శ్రీనివాస్, గండు సంజీవ్, దుగ్యాల సంతోష్‌రావు, ఈర్ల స్వామి, నెరెల్ల శ్రావణ్, తీగల శ్రీకాంత్ ఉన్నారు.

కమాన్‌పూర్: పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలించాలని మండలంలోని అన్ని గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ కూలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైనాల రాజు, ఎంపీటీసీ శేవ్వ శంకరయ్య, భూస తిరుపతి. మారబోయిన ముత్యాలు, కొమురయ్య, లక్ష్మయ్య, మొగిలితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని కల్వచర్ల, రత్నాపూర్, నాగెపల్లి, బేగంపేట, రామయ్యపల్లి, లద్నాపూర్ గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, మాజీ జెడ్పీటీసీలు గంట వెంకటరమణారెడ్డి, మైదం భారతి, నాయకులు కొలిపాక సారయ్య, కెక్కర్ల స్వరూప, కాటం సత్యం, కెక్కర్ల శ్రీనివాస్, అవినాష్‌గౌడ్, దేవ రామస్వామి, దాసరి మనోజ్ పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని పోతారం, మైదంబండలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పీటీసీ నాగినేని జగన్‌మోహన్‌రావు, నాయకులు మద్దెల రాజయ్య, బియ్యని శివకుమార్, చెలుకల జితేందర్‌యాదవ్, బుచ్చాంరావు, మేకల ఓదెలు, వెంకట్రాజం తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లిరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్నివర్గాల ప్రజలకు మేలు కలిగిందని, దేశం అన్నివిధాలా అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్ అన్నారు. పెద్దపల్లిలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణకు మద్దతుగా ఓటు వేసి గెలిపించాలని కోరారు. న్యాయవాదులు ఉప్పురాజు, శ్రీపతి సత్తయ్య, బాలకృష్ణ ప్రసాద్, డొంకెన రవీందర్, మార కిషోర్, సాంబమూర్తి, ఫణికుమార్, సదన్‌కుమార్, కుమారస్వామి ఉన్నారు.

మంథని: పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఎంపీగా గెలిపించాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రి రమాదేవి కోరారు. శుక్రవారం మంథని మండలం కన్నాల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. గ్రామంలో పలువురు యువకులు కాంగ్రెస్‌లో చేరారు. కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్‌రెడ్డి, నాయకులు తోకల మల్లేశ్, గుడిసె గట్టయ్య, కావేటి భూమయ్య, సమ్మయ్య, రాజయ్య, సదానందం, లచ్చయ్య, పాపిరెడ్డి ఉన్నారు.

అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన బీఆర్‌ఎస్

జూలపల్లి: రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో అగ్రభాగాన నిలిపి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని జెడ్పీచైర్మన్ పుట్ట మధు కోరారు. మండలంలోని కీచులాటపల్లె, కాచాపూర్ గ్రామాల్లో ఉపాధిహామీ పని స్థలం వద్ద, ఐకేపీ సెంటర్లలో ప్రచారం చేశారు. జూలపల్లిలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఈశ్వర్ కూతురు నందినితో కలిసి కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చుక్కారెడ్డి ఉన్నారు.

పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపిద్దాం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ప్రచారం చేశారు. ఉపాధి హామీ పని స్థలాలకు వెళ్లి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో అంతర్గాం జెడ్పీటీసీ ఆముల నారాయణ, పార్టీ ప్రతినిధులు ఎంపీటీసీ కొలిపాక శరణ్య, ధర్మాజి కృష్ణ, కొలిపాక మధుకర్, పుట్ట శ్రీనివాస్, గంగాధరి రాములు పాల్గొన్నారు.

కారుగుర్తుకు ఓటువేయాలి

సుల్తానాబాద్‌రూరల్: కారుగుర్తుకు ఓటువేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, బొంతకుంటపల్లి, భూపతిపూర్ గ్రామాల్లో శుక్రవారం ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ బాలాజీరావు, సింగిల్‌విండో చైర్మన్ సందీప్‌రావు, నాయకులు వీరగోని రమేశ్, రాజమల్లయ్య, మనోజ్‌గౌడ్, అంజయ్య, భూమేశ్,



ఓట్లు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

జెట్టి సంపత్, రాజయ్య పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం వెంకట్రావుపల్లి కేకేనగర్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు బూడిద సమ్మయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు శ్రీనివాస్, ఓదెలు, సురేశ్, కృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలో గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఎంపీపీ దంపతులు తానిపర్తి స్రవంతి–మోహన్‌రావు, మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలోని ఒకటో వార్డులో బీఆర్‌ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సంపత్, మమత, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఓదెల: బీఆర్‌ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ కోరారు. శుక్రవారం మండలంలోని ఉప్పరిపల్లెలో ఇంటింటి ప్రచారం చేశారు. మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు కర్రె మహేందర్‌రెడ్డి, కనుకుంట్ల సాయిలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజలకు భరోసా

కాల్వశ్రీరాంపూర్: ఆరుగ్యారంటీ పథకాల అమలుతో కాంగ్రెస్ సర్కార్‌పై ప్రజల్లో భరోసా పెరిగిందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ నేతృత్వంలో పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య అధ్యక్షతన శుక్రవారం వివిధ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మెన్నంపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచు చొప్పరి శ్రీనివాస్, తిరుపతి, బుర్ర శంకర్, కలవేన మల్లయ్య, నాగరాజ్, సదానందం, వీరయ్య, స్వామి, కాల్వశ్రీరాంపూర్‌కు చెందిన మాజీ వార్డు సభ్యులు బూర్ల రవి, రమాదేవి, స్వరూప, రాజ్‌కుమార్, సంపత్ ఉన్నారు. పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, నాయకులు రాజమల్లు, బాజీపటేల్, శ్రీనివాస్, రమేశ్, దేవేందర్, శివరామకృష్ణ, సురేశ్ ఉన్నారు.

ఎలిగేడు: మండలంలోని శివపల్లిలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు సమక్షంలో సుల్తానాబాద్ మండలానికి చెందిన రేగడిమద్దికుంట, అల్లీపూర్ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారిలో మాజీ సర్పంచులు రాజకొమురయ్య, గడ్డం మోహన్‌రెడ్డి ఆవుల వెంకటేశ్‌తోపాటు బీఆర్‌ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి ఎమ్మెల్యే సమ



కాల్వశ్రీరాంపూర్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

క్షంలో పార్టీలో చేరారు.

ధర్మారం: మండలంలోని నర్సింగాపూర్ గ్రామ మాజీ సర్పంచు బీఆర్‌ఎస్ నాయకుడు సురకంటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు శుక్రవారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్‌ఎస్‌కు నందిమేడారం ఎంపీటీసీ కట్ట సరోజన స్వామి, మాజీ ఉపసర్పంచు కట్ట రమేశ్ బీఆర్‌ఎస్ నాయకులు సామంతుల నర్సింగం, ఎండీ ఫీర్‌మహ్మద్, ఎల్తూరి కోమల్, ఎండీ బషీర్, ఎండీ జమాలోద్దిన్, మ్యాకల కోమల్, కనకట్ల కుమార్, కొలిపాక కుమార్, నరేశ, వంశీ కాంగ్రెసలో చేరారు. పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, అరిగె లింగయ్య, కమలేశ్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శ్యాసుందర్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన



సీసీ కెమెరాలను పరిశీలిస్తున్న అధికారులు

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అంగన్‌వాడీ సూపర్ వైజర్ తోట లక్ష్మి శుక్రవారం పరిశీలించారు. కెమెరాల పనితీరును కళాశాలలో ఉన్న జూనియర్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ టీచర్ ఉమారాణి ఉన్నారు.

ఏఐటీయూసీ డివిజన్ కమిటీల ఎన్నిక



కమిటీలను ప్రకటిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

యైటింక్లయిన్ కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్ కాలనీ 15, 16, 17, 18, 19వ డివిజన్లకు సంబంధించిన ఏఐటీయూసీ కమిటీలను స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఎన్నుకున్నట్లు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర తిరుపతి, ఉపాధ్యక్షుడు రాజారత్నం శుక్రవారం ప్రకటించారు. ఈ కమిటీలు ఆయా డివిజన్లలో ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేస్తాయని పేర్కొన్నారు. కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్.ప్రకాశ్, ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, అన్నారావు, శాంసన్, సంబశివరావు, మహేందర్, రవికుమార్, సంపత్ పాల్గొన్నారు.

బీజేపీతోనే పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి

గోదావరిఖని: బీజేపీ గెలుపుతోనే పారిశ్రామిక ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రామగుండం అసెంబ్లీ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి అన్నారు. శుక్రవారం స్థానిక రాంనగర్‌లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ఫేక్ వీడియోలు, తప్పుడు ప్రచారాలతో బీజేపీని అబాసు పాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. మేరుగు హన్మంతుగౌడ్, జక్కుల నరహరి, భూమయ్య, వీరేశం, బూడిద రమేశ్, భాషబోయిన వాసు, కొండపర్తి సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని గ్రామాల్లో బీజేపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కోడాటి వెంకటరమణారావు, కొక్కిరాల దామోదర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లో పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీజేపీ పెద్దపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా ఇన్‌చార్జి సోమారపు లావణ్య మాట్లాడుతూ దేశంలో మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ఇక్కడి అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గోమాస శ్రీనివాస్ మాట్లాడుతూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. 400 మంది వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరారు. నాయకులు బల్మూరి వనిత, అమరేందర్, పత్తి సంజీవ్, వీరయ్య, స్వరూప, బైరం శివ, రాజు, స్వరూప, కిషన్‌రావు, శ్రవణ్, వంశీ, నాగరాజ్



ప్రచారం చేస్తున్న కందుల సంధ్యారాణి

పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీకి చెందిన మీర్జంపేట ఎంపీటీసీ నేతృత్వంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గోపు కుమార్, కట్కం సాయి, రామిడి సంతోష్, ఉయ్యాల శ్రీధర్, నరేశ్, సతీశ్, చంద్రం, ఆల్ల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

పెద్దపల్లి మండలంలో..

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం పెద్దకల్వల, గౌరెడ్డిపేటలో శుక్రవారం బీజేపీ నాయకులు ప్రచారం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేశ్, పడాల శ్రీధర్ ఉన్నారు.

ఓదెల: మండలంలోని మడక గ్రామంలో ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు మద్దతుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండపాక నరసింహచారి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

సుల్తానాబాద్: పట్టణంలో శుక్రవారం బీజేపీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు యాదవ్, తిరుపతి, పవన్, కొమురయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆలయ అభివృద్ధికి దాతల సహకారం

రామగిరి: కల్వచర్ల సంతాన వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారు. శుక్రవారం ఆలయ గర్భగుడిలో మామిడి రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మామిడి హరీశ్ ఆలయంలో ఫ్లోరింగ్ టైల్స్ వేయడానికి ముందుకు వచ్చారు. కాగా ఆ పనులను మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి ప్రారంభించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య, గ్రామస్తులు వేము అంజి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఫొటోగ్రాఫర్స్

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లిగేట్ గ్రామంలోని పోరేట్‌పల్లి పోచమ్మ దేవాలయంలో యైటింక్లైన్‌కాలనీ ఫొటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. అధ్యక్షుడు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి తిరుపతి, కోశాధికారి నరేశ్, ఉపాధ్యక్షుడు రమేశ్, ఫొటోగ్రాఫర్స్ తిరుపతి, అశోక్, గోపాల్‌రావు, శ్రీనివాస్, రాజు, సతీశ్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించండి

మంథని: రాష్ట్రంలో లక్షలాదిగా ఉన్న దివ్యాంగుల ప్రయోజనం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబుకు దివ్యాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యుడు, జిల్లా కన్వీనర్ ఇనుముల సతీశ్ వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ జాతీయ మేనిఫెస్టోలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 5శాతం రిజర్వేషన్లు ఇప్పటికే రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అమలు చేసేలా కృషి చేయాలని కోరారు.

వ్యవసాయ పరిశ్రమలు తెచ్చేవారికి అవకాశం ఇవ్వండి

సుల్తానాబాద్: పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో వ్యవసాయ పరిశ్రమలు తెచ్చేవారికి అవకాశం కల్పించాలని స్వతంత్ర ఎంపీ అభ్యర్థి, ఉస్మానియా ప్రొఫెసర్ డాక్టర్ సతానియేలు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్లు తనకు అవకాశం ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

భావితరాల భవిష్యత్‌ను తాకట్టు పెట్టొద్దు

మంథని: రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ద్వారా కల్పించిన ఓటును అమ్ముకొని భావితరాలకు భవిష్యత్‌ను తాకట్టు పెట్టొద్దని పెద్దపల్లి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి బూడిద తిరుపతి వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మంథని అంబేద్కర్ చౌక్‌లో మూతికి నల్ల రిబ్బన్ కట్టుకొని తరాజులో ఒకవైపు భారత రాజ్యాంగ పుస్తకం, మరో వైపు రూ.500నోటుతో ప్రచారం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసే వాళ్లు జైల్లో ఉంటున్నారని, రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చి పెట్టుబడిదారులు రాజ్యాధికారం చేపట్టి ప్రజాధనం లూటి చేస్తున్నారని విమర్శించారు. భీమనపల్లి సురేందర్, విరుగురాల ప్రసాద్, మంథని సాగర్, ఎరుకల శ్రీనివాస్ ఉన్నారు.

వార్డులో పిచ్చిమొక్కల తొలగింపు



శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని 8వ వార్డులో స్వచ్ఛ శుక్రవార్‌లో భాగంగా స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వార్డు పరిధిలో పిచ్చి మొక్కలను తొలగించారు. బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించి క్లోరినేషన్ పనులను పర్యవేక్షించారు. కౌన్సిలర్‌తో పాటు కరుణాకర్, ఎల్లమ్మ, భూమయ్య ఉన్నారు.

నిబంధనలు పాటించని కళాశాలపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖనిటౌన్: అనుమతి లేని ట్రినిటీ డిగ్రీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ మల్లేశ్‌కు ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల ప్రీతం శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రినిటి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఒక భవనం అనుమతి పొందిన తర్వాత నాలుగేళ్లుగా అనుమతి లేకుండా వేరొక భవనంలో కళాశాలను కొనసాగిస్తోందని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా కళాశాలను నిర్వహిస్తున్నారన్నారు. తగు చర్యలు తీసుకొని దోస్తు ప్రక్రియను రద్దు చేయాలని, లేనిపక్షంలో ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.